RNI No. 70529/99 VIVEK March 2024, Regd. No. HQ/SD-298/2024-26, Date of Posting : 27/28 February, Date of Publication : 25-2-2024

Free Booklet

# వివేక్

వివేకానికి, విజ్ఞానానికి, విజయానికి ప్రతీక

మార్చి 2024

# కేంద్ర మధ్యంతర బడ్జెట్ 2024-25



**ఆర్.సి రెడ్డి పబ్లికేషన్స్**

Scanned with OKEN Scanner

RNI No. 70529/99 VIVEK March 2024, Regd. No. HQ/SD-298/2024-26,
Date of Posting : 27/28 February, Date of Publication : 25-2-2024

# 47,65,768 కోట్లతో 2024-25 కేంద్ర మధ్యంతర బడ్జెట్

2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. నిర్మలా సీతారామన్ ఆరోసారి బడ్జెట్ ప్రసంగం చేశారు.

| | | |
|---|---|---|
| మొత్తం బడ్జెట్ | : | రూ. 47,65,768 కోట్లు |
| రెవెన్యూ వసూళ్లు | : | రూ. 30,01,274 కోట్లు |
| రెవెన్యూ వ్యయం | : | రూ. 36,54,657 కోట్లు |
| మూలధన వసూళ్లు | : | రూ. 17,64,494 కోట్లు |
| మూలధన వ్యయం | : | రూ. 11,11,111 కోట్లు |

**బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు..**

- సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదం భారత ఆర్థిక మూలాలను పటిష్టం చేసింది.
- పదేళ్లలో మోదీ నాయకత్వంలో అమలు చేసిన సంస్కరణలు ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదం చేశాయి.
- బాధ్యతాయుతంగా తీసుకున్న నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.
- నూతన సంస్కరణలతో కొత్త పారిశ్రామిక వేత్తలు పుట్టుకొచ్చారు.
- సంస్కరణపథంలో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోంది.
- ఆత్మనిర్భర భారత్ నిర్మాణంలో ప్రతి వ్యక్తి భాగస్వాములయ్యారు.
- సమ్మిళిత, సంతులిత ఆర్థిక విధానాలతో ప్రతీ వ్యక్తికీ ప్రగతి ఫలాలు అందాయి.
- ఇంటింటికీ విద్యుత్, ఉపాధి, తాగునీరు సమ్మిళిత అభివృద్ధికి నినాదాలు.
- మహిళలకు మూడింట ఒకవంతు రిజర్వేషన్లు కల్పించాం.
- 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు.
- వన్ నేషన్ వన్ మార్కెట్ వల్ల ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంది.
- 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా అవతరించేందుకు కృషి చేస్తున్నాం.
- వ్యవసాయ రంగానికి మా ప్రభుత్వం కొత్త ఊపిరి పోసింది.
- అన్నదాతలకు కనీస మద్దతు ధరను దశల వారీగా పెంచాం.
- మద్దతు ధరలు, పెట్టుబడి రాయితీలతో రైతులకు ప్రయోజనాలు కల్పించాం.
- పేదరిక నిర్మూలనకు బహుముఖీయ విధానాలతో ప్రభుత్వం పనిచేసింది.
- మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం పేదలు, మహిళలు, యువత, అన్నదాతలను శక్తిమంతం చేసింది.
- పేదలకు జన్‌ధన్ ఖాతాల ద్వారా రూ.34 లక్షల కోట్లు అందించాం.
- 78 లక్షల మంది వీధి వ్యాపారులకు ఆర్థిక సాయం అందించాం.
- రూ.2.20 లక్షల కోట్ల పూచికత్తులేని రుణాలు అందించాం.
- 11.8 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించాం.
- 4.50 కోట్ల మందికి బీమా సౌకర్యం కల్పించాం.
- వ్యవసాయ రంగంలో కొత్త సాంకేతికతతో విలువ జోడించే విధానాలు తెచ్చాం.

| రూపాయి రాక (పైసల్లో) | | | రూపాయి పోక (పైసల్లో) | | |
|---|---|---|---|---|---|
| రుణాలు | – | 28 | వడ్డీ చెల్లింపులు | – | 20 |
| జీఎస్టీ | – | 18 | పన్నులు, సుంకాల్లో రాష్ట్రాల వాటా | – | 20 |
| కార్పొరేట్ పన్ను | – | 17 | కేంద్ర పథకాలు | – | 16 |
| ఆదాయపు పన్ను | – | 19 | ఆర్థిక సంఘం, ఇతర బదిలీలు | – | 8 |
| కేంద్ర ఎక్సైజ్ సుంకాలు | – | 6 | కేంద్ర ప్రాయోజిత పథకాలు | – | 8 |
| పన్నేతర రాబడి | – | 7 | ఇతర వ్యయం | – | 10 |
| కస్టమ్స్ సుంకాలు | – | 4 | రక్షణ | – | 8 |
| రుణేతర మూలధన రాబడి | – | 1 | రాయితీలు | – | 6 |
| .... | | | పింఛన్లు | – | 4 |



Scanned with OKEN Scanner

| కేంద్ర బడ్జెట్ సమగ్ర స్వరూపం (రూ. కోట్లలో..) | | | | | |
|---|---|---|---|---|---|
| క్ర.సం. | అంశం | 2022-23 | 2023-24 | | 2024-25 |
| | | (వాస్తవ గణాంకాలు) | (బడ్జెట్ అంచనాలు) | (సవరించిన అంచనాలు) | (బడ్జెట్ అంచనాలు) |
| **1.** | రెవెన్యూ వసూళ్లు | **23,83,206** | **26,32,281** | **26,99,712** | **30,01,274** |
| 2. | పన్ను ఆదాయం | 20,97,786 | 23,30,631 | 23,23,918 | 26,01,574 |
| 3. | పన్నేతర ఆదాయం | 2,85,421 | 3,01,650 | 3,75,795 | 3,99,701 |
| **4.** | మూలధన వసూళ్లు | **18,09,951** | **18,70,816** | **17,90,773** | **17,64,494** |
| 5. | రుణాలు తిరిగి వసూళ్లు | 26,161 | 23,000 | 26,000 | 29,000 |
| 6. | ఇతర మూలధన వసూళ్లు | 46,035 | 61,000 | 30,000 | 50,000 |
| 7. | అప్పులు, ఇతర వసూళ్లు | 17,37,755 | 17,86,816 | 17,34,773 | 16,85,494 |
| **8.** | మొత్తం వసూళ్లు | **41,93,157** | **45,03,097** | **44,90,486** | **47,65,768** |
| **9.** | మొత్తం వ్యయం | **41,93,157** | **45,03,097** | **44,90,486** | **47,65,786** |
| 10. | రెవెన్యూ ఖాతా | 34,53,132 | 35,02,136 | 35,40,239 | 36,54,657 |
| 11. | వడ్డీ చెల్లింపులు | 9,28,517 | 10,79,971 | 10,55,427 | 11,90,440 |
| 12. | మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు | 3,06,264 | 3,69,988 | 3,21,190 | 3,85,582 |
| 13. | మూలధన ఖాతా | 7,40,025 | 10,00,961 | 9,50,246 | 11,11,111 |
| 14. | ప్రభావవంతమైన మూలధనవ్యయం | 10,46,289 | 13,70,948 | 12,71,436 | 14,96,693 |
| **15.** | రెవెన్యూ లోటు **(10-1)** | **10,69,926 (3.9%)** | **8,69,855 (2.9%)** | **8,40,527 (2.8%)** | **6,53,383 (2.0%)** |
| **16.** | ప్రభావిత రెవెన్యూ లోటు **(14-12)** | **7,63,662 (2.8%)** | **4,99,867 (1.7%)** | **5,19,337 (1.8%)** | **2,67,801 (0.8%)** |
| **17.** | ద్రవ్య లోటు **9-(1+5+6))** | **17,37,755 (6.4%)** | **17,86,816 (5.9%)** | **17,34,773 (5.8%)** | **16,85,494 (5.1%)** |
| **18.** | ప్రాథమిక లోటు **(17-11)** | **8,09,238 (3.0%)** | **7,06,845 (2.3%)** | **6,79,346 (2.3%)** | **4,95,054 (1.5%)** |

- స్కిల్ ఇండియా మిషన్‌తో కోటి 40 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ అందించాం.
- యువతకు ముద్రా యోజనతో రూ.25 లక్షల కోట్లు రుణాలుగా ఇచ్చాం.
- గత ఐదేళ్లలో 7 ఐఐటీలు, 16 ట్రిపుల్ ఐటీలు, 7 ఐఐఎంలు, 15 ఎయిమ్స్, 390 యూనివర్సిటీలు ఏర్పాటు చేశాం.
- 10 ఏళ్లలో ఉన్నత విద్య చదివే అమ్మాయిల సంఖ్య 28 శాతం పెరిగింది.
- స్టార్టప్ ఇండియా ద్వారా యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేశాం.
- గ్రామీణ ప్రాంతాల్లో పీఎం ఆవాస్ యోజన ఇళ్లలో 70 శాతం మహిళల పేరుపైనే ఇచ్చాం.



Scanned with OKEN Scanner

RNI No. 70529/99 VIVEK March 2024, Regd. No. HQ/SD-298/2024-26,
Date of Posting : 27/28 February, Date of Publication : 25-2-2024

- జీడీపీ అంటే గవర్నెన్స్, డెవలప్మెంట్, పెర్ఫార్మెన్స్ అని కొత్త అర్థం ఇచ్చాం.
- ఈ పదేళ్లలో ద్రవ్యోల్బణాన్ని సమతుల్యంగా ఉంచాం.
- ఈ పదేళ్లలో ప్రజల వాస్తవ ఆదాయం 50 శాతానికి పెరిగింది.
- వాస్తవ ఆదాయ పెరుగుదల ప్రజల జీవన ప్రమాణాలు పెంచింది.
- వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25)లో వేతన జీవులు రూ.7 లక్షల లోపు ఆదాయం గల వారు పన్ను మినహాయింపు ఉంటుంది.
- ఆశాలు, అంగన్వాడీలకు ఆయుష్మాన్ పథకం వర్తింపు.
- బస్తీలు, అద్దె ఇళ్లలో ఉండేవారి సొంతింటి కలను నెరవేరుస్తాం.
- ఇంటి నిర్మాణానికి, కొనుగోలుకు ప్రభుత్వం మద్దతు ఇస్తుంది.
- మధ్య తరగతి కోసం నూతన గృహ నిర్మాణ విధానం తెస్తున్నాం.
- వచ్చే ఐదేళ్లలో పీఎం ఆవాస్ యోజన కింద 2 కోట్ల ఇళ్ల నిర్మాణం.
- రూఫ్ టాప్ సోలార్ పాలసీ విధానం కింద కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్.
- డెమోగ్రఫీ, డెమోక్రసీ, డైవర్సిటీ మూల సూత్రాలుగా భారత్ ముందడుగు వేస్తోంది.
- 2047 నాటికి ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను సాధించే దిశగా ముందడుగు వేస్తున్నాం.
- కొత్త ప్రపంచంతో అనుసంధానమవుతూ భారత్ దిక్సూచిగా నిలబడుతోంది.
- దేశ తూర్పు ప్రాంతాన్ని నూతన అభివృద్ధి రథంగా మారుస్తున్నాం.
- భారత్ నుంచి మధ్య ప్రాశ్చం మీదుగా యూరప్‌కు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు.
- మౌలిక వసతుల రంగానికి రూ.11.11 లక్షల కోట్లు కేటాయింపు.
- పిల్లల ఆరోగ్యం కోసం ఇంద్ర ధనస్సు కార్యక్రమం.
- దేశంలో కొత్తగా ఐదు సమీకృత ఆక్వా పార్కులు.
- పాడి రైతుల ప్రోత్సాహానికి ప్రత్యేక సమగ్ర కార్యక్రమం.
- నానో యూరియా తర్వాత పంటలకు నానో డీఏపీ కింద ఎరువులు అందిస్తాం.
- ఆయిల్ సీడ్స్ రంగంలో ఆత్మ నిర్భరత సాధిస్తాం.
- స్వయం సహాయక బృందాల్లో కోటి మంది మహిళలు లక్షాధికారులు అయ్యారు.
- జీఎస్టీ వంటి ట్యాక్స్ సంస్కరణలు ట్యాక్స్ పరిధిని పెంచాయి.
- క్రీడల్లో సాధించిన పతకాలు యువతలో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్నాయి.
- ప్రపంచ దేశాలు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నా భారత్ మాత్రం అభివృద్ధి పథంలో పయనిస్తోంది.
- ట్రిపుల్ తలాక్ చట్ట విరుద్ధమని ప్రకటించాం.
- జిల్లాలు, బ్లాక్‌ల అభివృద్ధి కోసం రాష్ట్రాలతో కలిసి పనిచేస్తున్నాం.
- 9-14 ఏళ్ల బాలికలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా చర్యలు.
- మరిన్ని మెడికల్ కాలేజీల కోసం కమిటీలు ఏర్పాటు చేస్తాం.

**వివరాలు:**

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగ పాఠం:**

**ప్రతి కుటుంబం లక్ష్యంగా అభివృద్ధి:**

గత పదేళ్లలో ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తినీ లక్ష్యంగా చేసుకొని అందరికీ ఇళ్లు, హర్ ఘర్ జల్, అందరికీ విద్యుత్, అందరికీ వంటగ్యాస్, బ్యాంకు ఖాతాలు, అందరికీ ఆర్థిక సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషిచేసిందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఉచిత రేషన్ ద్వారా 80 కోట్ల మందికి సంబంధించి ఆహారం గురించిన ఆందోళనలు తొలగిపోయాయి. అన్నదాత ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలను తగిన విధంగా పెంచడం జరుగుతోంది. దీనిద్వారా గ్రామీణ ప్రాంతాల వాస్తవ ఆదాయం పెరిగింది.

**సామాజిక న్యాయం:**

ప్రభుత్వం సర్వతోముఖంగా అందరినీ కలుపుకుపోయే (సర్వాంగిణ, సర్వస్పర్శి, సర్వసమావేశి) అభివృద్ధి విధానంతో పని చేస్తోంది. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడానికి కృషిచేస్తున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రజల సామర్థ్యాన్ని మెరుగుపరచడంతో పాటు వారికి సాధికారత కల్పించాలి. గతంలో సామాజిక న్యాయం అనేది రాజకీయ నినాదంగా ఉండేది. కానీ.. మా ప్రభుత్వానికి సామాజిక న్యాయం అనేది సమర్థవంతమైన, అవసరమైన పాలనా నమూనా. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు, కార్యక్రమాల ఫలాలు అందించినప్పుడే సామాజిక న్యాయం సమగ్ర విజయం సాకారమవుతుంది.

మన ప్రధాని గట్టిగా విశ్వసిస్తున్నట్లుగా మనం నాలుగు ప్రధాన కులాలపై దృష్టిపెట్టాలి. అవి.. పేదలు, మహిళలు, యువత,



Scanned with OKEN Scanner

## కీలక రంగాలకు వ్యయం (రూ. కోట్లలో..)

| | అంశం | 2022-23 (వాస్తవ గణాంకాలు | 2023-24 (బడ్జెట్ అంచనాలు) | 2023-24 (సవరించిన అంచనాలు) | 2024-2025 (బడ్జెట్ అంచనాలు) |
|---|---|---|---|---|---|
| 1. | పెన్షన్ | 241599 | 234359 | 238049 | 239612 |
| 2. | రక్షణ | 399123 | 432720 | 455897 | 454773 |
| 3. | ఎరువుల రాయితీ | 251339 | 175100 | 188894 | 164000 |
| 4. | ఆహార రాయితీ | 272802 | 197350 | 212332 | 205250 |
| 5. | పెట్రోలియం | 6817 | 2257 | 12240 | 11925 |
| 6. | వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలు | 125875 | 144214 | 140533 | 146819 |
| 7. | వాణిజ్యం, పరిశ్రమలు | 44363 | 48169 | 47350 | 45958 |
| 8. | ఈశాన్య ప్రాంత అభివృద్ధి | 990 | 5892 | 5892 | 5900 |
| 9. | విద్య | 98567 | 116417 | 108878 | 124638 |
| 10. | ఇంధనం | 65717 | 94915 | 54989 | 76302 |
| 11. | విదేశీ వ్యవహారాలు | 16661 | 18050 | 29122 | 22155 |
| 12. | ఆర్థిక | 11551 | 13574 | 23982 | 87642 |
| 13. | ఆరోగ్యం | 73551 | 88956 | 79221 | 90171 |
| 14. | హోం వ్యవహారాలు | 120932 | 134917 | 133360 | 139328 |
| 15. | వడ్డీ | 928517 | 1079971 | 1055427 | 1190440 |
| 16. | ఐటీ, టెలికం | 111629 | 93478 | 95781 | 115752 |
| 17. | ఇతరాలు | 101108 | 117008 | 118020 | 123136 |
| 18. | ప్రణాళిక, గణాంకాలు | 4560 | 6268 | 4475 | 6291 |
| 19. | గ్రామీణాభివృద్ధి | 238396 | 238204 | 238984 | 265808 |
| 20. | శాస్త్రీయ విభాగాలు | 24041 | 32225 | 26651 | 32169 |
| 21. | సాంఘిక సంక్షేమం | 40470 | 55080 | 46741 | 56501 |
| 22. | పన్ను నిర్వహణ | 207431 | 194749 | 193695 | 203297 |
| 23. | జీఎస్టీ పరిహార నిధి | 163506 | 145000 | 145000 | 150000 |
| 24. | రాష్ట్రాలకు బదలీ | 273393 | 324641 | 273985 | 286787 |
| 25. | రవాణా | 390508 | 517034 | 524941 | 544039 |
| 26. | కేంద్రపాలిత ప్రాంతాలు | 65907 | 61118 | 66676 | 63514 |
| 27. | పట్టణాభివృద్ధి | 77310 | 76432 | 69271 | 77524 |
| 28. | నికర అనుబంధ వనరులు | ... | ... | 45100 | -13990 |
| | మొత్తం | **41,93,157** | **45,03,097** | **44,90,486** | **47,65,768** |



Scanned with OKEN Scanner

RNI No. 70529/99 VIVEK March 2024, Regd. No. HQ/SD-298/2024-26,
Date of Posting : 27/28 February, Date of Publication : 25-2-2024

అన్నదాత. వారి అవసరాలు, ఆకాంక్షలు, సంక్షేమమే మా అత్యంత ప్రాధాన్యత. ఈ నాలుగు వర్గాలూ అభివృద్ధి చెందినప్పుడే దేశం పురోగమిస్తుంది. ఈ వర్గాల సాధికారత, శ్రేయస్సు దేశాన్ని ముందుకు నడిపిస్తుంది.

**పేదల క్షేమం, సంక్షేమం:**

పేదలు అభివృద్ధి ప్రక్రియలో సాధికార భాగస్వాములు అయినప్పుడు వారికి సహాయపడే ప్రభుత్వ శక్తి కూడా అనేక రెట్లు పెరుగుతుంది. ఈ పదేళ్లలో సబ్ కా సాత్ సాధనతో 25 కోట్ల మంది ప్రజలు బహుముఖ పేదరికం నుంచి విముక్తి పొందేందుకు ప్రభుత్వం కృషిచేసింది. ప్రధానమంత్రి-జన్ ధన్ ఖాతాల ఆధారంగా రూ. 34 లక్షల కోట్లు ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు నగదు బదిలీ అయింది. దీనివల్ల ప్రభుత్వానికి రూ. 2.7 లక్షల కోట్ల మేర ఆదా జరిగింది. గతంలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమల్లో జరిగిన లీకేజీలను ఇప్పుడు అరికట్టడం వల్ల ఈ ఆదా జరిగింది. ఈ విధంగా ఆదా అయిన సొమ్ము పేదల సంక్షేమానికి అవసరమైన మరిన్ని నిధులు సమకూర్చేందుకు ఉపయోగపడుతుంది.

**వీధి వ్యాపారులకు రుణ సహాయం:**

పీఎం-స్వానిధి ద్వారా 78 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణ సహాయం అందింది. వీరిలో 2.3 లక్షల మంది మూడోసారి రుణ సహాయం పొందారు. అభివృద్ధికి దూరంగా ఉన్న బలహీన గిరిజన సమూహాలకు పీఎం జన్‌మన్ యోజన చేరువైంది. 18 రకాల కార్యకలాపాల్లో ఉన్న చేతివృత్తిదారులు, కళాకారులకు పీఎం విశ్వకర్మ యోజన ద్వారా ప్రయోజనం కలగనుంది. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సాధికారత కోసం ఉద్దేశించిన పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరాలనేది మా దృఢ సంకల్పం.

**అన్నదాత సంక్షేమం:**

రైతులు మనకు అన్నదాతలు. ఏటా దేశంలో సన్న, చిన్నకారు రైతులతో కలిపి 11.8 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతోంది. పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా 4 కోట్ల మంది రైతులకు పంటల బీమా అందింది. వీటితో పాటు అనేక కార్యక్రమాలను దేశానికి, ప్రపంచానికి అన్నం పెట్టే రైతుల కోసం అమలుచేయడం జరుగుతోంది. 1,361 వ్యవసాయ మార్కెట్లను ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చరల్ మార్కెట్ (ఈఎన్ఏఎం)తో అనుసంధానం చేశాం. మూడు లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యాపార కార్యకలాపాల్లో భాగస్వాములైన 1.8 కోట్ల మంది రైతులకు ఈ విధానం ద్వారా సేవలు అందుతున్నాయి. సమ్మిళిత, సమతుల్య, అధిక వృద్ధి, ఉత్పాదకత సాధనకు వ్యవసాయ రంగం సిద్ధంగా ఉంది. ఇవి రైతు కేంద్రీకృత విధానాలు, ఆదాయ మద్దతు, ధర, బీమా మద్దతు ద్వారా నష్టాల కవరేజీ, స్టార్టప్‌ల ద్వారా సాంకేతికతలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా చేకూరుతాయి.

**యువ సాధికారత:**

మన శ్రేయస్సు అనేది యువతకు పూర్తిస్థాయి సాధికారత కల్పించడంపై ఆధారపడు తుంది. జాతీయ విద్యా విధానం-2020 సంస్కరణలకు నాంది పలుకుతోంది. పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతోంది. అదే విధంగా అన్ని విధాలా విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తోంది. స్కిల్ ఇండియా మిషన్ ద్వారా 1.4 కోట్ల మంది యువతకు శిక్షణ లభించింది. 54 లక్షల మంది యువతలో నైపుణ్యాభివృద్ధికి తోడ్పడింది. కొత్తగా మూడువేల ఐటీఐలను ఏర్పాటు చేయడమైంది. పెద్దమొత్తంలో కొత్త ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటు జరిగింది. ఏడు ఐఐటీలు, 16 ఐఐఐటీలు, ఏడు ఐఐఎంలు, 15 ఎయిమ్స్, 390 విశ్వవిద్యాల యాలను ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రధానమంత్రి ముద్రా యోజన పథకం ద్వారా 43 కోట్ల రుణాల మంజూరు జరిగింది. వీటిద్వారా రూ. 22.5 లక్షల కోట్ల మేర రుణాలు యువత వ్యవస్థాపక ఆకాంక్షలను నెరవేర్చేందుకు మంజూరు చేయడం జరిగింది. దీంతోపాటు ఫండ్ ఆఫ్ ఫండ్స్, స్టార్టప్ ఇండియా, స్టార్టప్ క్రెడిట్ గ్యారెంటీ పథకాల ద్వారా యువతకు మేలు జరుగుతోంది.

మన యువత క్రీడల్లో కొత్త పుంతలు తొక్కుతున్నందుకు దేశం గర్విస్తోంది. 2023 ఆసియా క్రీడలు, ఆసియా పారా గేమ్స్‌లో మన క్రీడాకారులు అధిక సంఖ్యలో పతకాలు సాధించారు. ఇవి మన క్రీడాకారుల విశ్వాసస్థాయిని ప్రతిబింబిస్తున్నాయి. మన నంబర్ వన్ ర్యాంక్ ఆటగాడు ప్రజ్ఞానంద 2023లో ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌పై గట్టి పోరాటాన్ని ప్రదర్శించారు. 2010లో మనదేశంలో 20 కంటే తక్కువ మంది చెస్ గ్రాండ్‌మాస్టర్లు ఉండగా నేడు ఆ సంఖ్య 80 మందికి పైగా చేరింది.



Scanned with OKEN Scanner

RNI No. 70529/99 VIVEK March 2024, Regd. No. HQ/SD-298/2024-26,
Date of Posting : 27/28 February, Date of Publication : 25-2-2024



ఎంట్రప్రెన్యూర్‌షిప్, జీవన సౌలభ్యం, గౌరవం కల్పించడం తదితర అంశాల ద్వారా మహిళలకు సాధికారత కల్పించడం ఈ పదేళ్లలో ఊపందుకుంది. మహిళా పారిశ్రామికవేత్తలకు 30 కోట్ల ముద్రా యోజన రుణాలు ఇచ్చాం. పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28 శాతం మేర పెరిగింది. స్టెమ్ కోర్సుల్లో నమోదు గణాంకాలను చూస్తే 43 శాతం మంది అమ్మాయిలు, మహిళలు ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికం. ఈ చర్యలన్నీ శ్రామికశక్తిలో మహిళల భాగస్వామ్యం పెరిగేందుకు దోహదపడుతున్నాయి.

ట్రిపుల్ తలాక్‌ను చట్టవిరుద్ధం చేయడం, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లు రిజర్వేషన్ కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 70 శాతానికి పైగా ఇళ్లను మహిళలకు ఏకైక లేదా ఉమ్మడి యజమాన్యం కల్పించడం వారి గౌరవాన్ని పెంచింది.

**పాలన, అభివృద్ధి, జీడీపీలో పురోగతి:**

స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) పరంగా అధిక వృద్ధిని అందించడమే కాకుండా ప్రభుత్వం అత్యంత సమగ్ర జీడీపీ (పరిపాలన, అభివృద్ధి, పురోగతి)పై సమానంగా దృష్టిసారించింది. ప్రభుత్వం పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన ప్రజా కేంద్రీకృత, సత్వర విశ్వాస ఆధారిత పరిపాలనను పౌరుడే ప్రథమం; కనీస ప్రభుత్వం, గరిష్ట పాలన విధానంతో అందించింది.

సర్వతోముఖాభివృద్ధి ప్రభావం అన్ని రంగాల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. విదేశీ రంగంతో సహా స్థూల ఆర్థిక స్థిరత్వం నెలకొంది. పెట్టుబడులు బాగా పెరిగాయి. ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది. భవిష్యత్తు కోసం మరింత గొప్ప ఆకాంక్షలతో ప్రజలు మంచిగా సంపాదిస్తూ హాయిగా జీవిస్తున్నారు. ప్రజల సగటు వాస్తవ ఆదాయం 50 శాతం మేర పెరిగింది. ద్రవ్యోల్బణం మధ్యస్తంగా ఉంది. ప్రజలు తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు సాధికారత కలిగియున్నారు.

**ఆర్థిక నిర్వహణ:**

గత పదేళ్లలో బహుముఖ ఆర్థిక నిర్వహణ ప్రజాకేంద్రీకృత సమ్మిళిత అభివృద్ధితో జరిగింది. భౌతిక, డిజిటల్, సామాజిక మౌలిక సదుపాయాల కల్పన రికార్డు సమయంలో జరిగింది. దేశంలోని అన్ని ప్రాంతాలు ఆర్థిక వృద్ధిలో చురుకైన భాగస్వాములుగా మారుతున్నాయి. 21వ శతాబ్దంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనేది కొత్త ఉత్పత్తి కారకంగా నిలిచింది. ఇది ఆర్థిక వ్యవస్థ అధికారికీకరణలో కీలకపాత్ర పోషిస్తోంది. వస్తువులు, సేవల పన్ను (జీఎస్టీ).. ఒక దేశం, ఒకే మార్కెట్, ఒకే పన్నుకు వీలుకల్పించింది. ట్యాక్స్ బేస్‌ను విస్తృతం చేసేందుకు పన్ను సంస్కరణలు దోహదం చేశాయి. పటిష్ట ఆర్థిక వ్యవస్థతో సేవింగ్స్, క్రెడిట్, పెట్టుబడులకు ప్రయోజనం చేకూరింది.

ఆర్థిక వ్యవస్థలో ప్రపంచ పెట్టుబడులు, ఆర్థిక సేవలకు జీఐఎఫ్‌టీ, ఐఎఫ్ఎస్‌సీ, ఐఎఫ్ఎస్‌సీఏలు బలమైన గేట్‌వేను సృష్టిస్తున్నాయి. విధానపరంగా ద్రవ్యోల్బణ నిర్వహణ జరుగుతోంది.

ప్రపంచానికి చాలా కష్టమైన సమయాల్లో భారతదేశం జీ20 అధ్యక్ష పదవిని చేపట్టింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అధిక ద్రవ్యోల్బణం, అధిక వడ్డీ రేట్లు, తక్కువ వృద్ధి, అధికస్థాయి ప్రజా రుణం, తక్కువ వాణిజ్య వృద్ధి, వాతావరణ సవాళ్లను ఎదుర్కొంటోంది. ఆహారం, ఎరువులు, ఇంధనం, ఆర్థిక సంక్షోభానికి కోవిడ్ మహమ్మారి కారణమైంది. అయితే భారతదేశం విజయవంతంగా ఈ స్థితిని అధిగమించింది. ప్రపంచ సమస్యలకు సరైన పరిష్కారాలను చూపడంలో భారత్ సఫలమైంది.

ఇటీవల ప్రకటించిన ఇండియా–మిడిల్ ఈస్ట్–యూరప్ ఎకనామిక్ కారిడార్ భారత్, ఇతర దేశాలకు వ్యూహాత్మక, ఆర్థిక గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. గౌరవనీయులైన ప్రధానమంత్రి మాటల్లో.. ఈ కారిడార్ వచ్చే వందేళ్ల ప్రపంచ వాణిజ్యానికి ఆధారమవుతుంది. ఈ కారిడార్ భారత గడ్డపై ప్రారంభించబడిందని చరిత్ర గుర్తుంచుకుంటుంది.

**వికసిత్ భారత్ దార్శనికత:**

ప్రకృతితో సామరస్యంగా, ఆధునిక మౌలిక సదుపాయాలతో సుసంపన్నమైన భారత్; పౌరులందరికీ, అన్ని ప్రాంతాల వారికి అవకాశాలను అందించడం మా లక్ష్యం. పటిష్టమైన, ఆదర్శప్రాయమైన పనితీరు ట్రాక్ రికార్డు, ప్రగతిని ఆర్జించే 'సబ్‌కా విశ్వాస్' నుంచి వచ్చిన విశ్వాసంతో వచ్చే అయిదేళ్లు అపూర్వమైన అభివృద్ధి, అభివృద్ధి చెందిన భారతదేశం : 2047 కలను సాకారం చేసుకునే బంగారు క్షణాలు. సబ్ కా ప్రయాస్ మద్దతు కలిగిన జనాభా, ప్రజాస్వామ్యం, వైవిధ్యం ప్రతి భారతీయుని ఆకాంక్షలను నెరవేర్చగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. గౌరవ ప్రధానమంత్రి తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో పేర్కొన్నట్లుగా అవకాశాలకు కొరత లేదు; మనకు కావలసినన్ని అవకాశాలు ఉన్నాయి. దేశం మరిన్ని అవకాశాలను సృష్టించుకోగలదు కూడా. దీనికి ఆకాశమే హద్దు.



Scanned with OKEN Scanner

RNI No. 70529/99 VIVEK March 2024, Regd. No. HQ/SD-298/2024-26,
Date of Posting : 27/28 February, Date of Publication : 25-2-2024

**'అమృత్ కాల్' కోసం వ్యూహం:**

ప్రభుత్వం వృద్ధిని ప్రోత్సహించే, నిలకడగా ఉండే ఆర్థిక విధానాలను అవలంబిస్తోంది. సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధిని సులభతరం చేస్తోంది. ఉత్పాదకతను మెరుగుపరుస్తూ అందరికీ అవకాశాలను సృష్టిస్తోంది. వారి సామర్థ్యాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సంస్కరించు, అమలుచేయు, మార్పు దిశగా పయనించు సూత్రం ద్వారా మార్గనిర్దేశం చేస్తూ ప్రభుత్వం తదుపరి తరం సంస్కరణలను చేపడుతోంది. వాటిని సమర్థవంతంగా అమలుచేసేందుకు రాష్ట్రాలు, భాగస్వామ్య పక్షాలతో ఏకాభిప్రాయాన్ని ఏర్పరుస్తుంది.


సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు (ఎంఎస్ఎంఈ) ప్రపంచవ్యాప్తంగా ఎదగడానికి, పోటీపడేందుకు సకాలంలో అవసరమైన ఆర్థిక, సాంకేతికతలు, శిక్షణను అందించడం మా ప్రభుత్వానికి ముఖ్యమైన విధానపరమైన ప్రాధాన్యతగా ఉంది. 'పంచామృతం' లక్ష్యాలకు అనుగుణంగా మా ప్రభుత్వం అధిక, మరింత వనరుల సమర్థత ఆర్థిక వృద్ధిని సులభతరం చేస్తుంది. ఇది లభ్యత, అందుబాటు, స్థోమత పరంగా ఇంధన భద్రతకు పనిచేస్తుంది. పెట్టుబడి అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం పరిమాణం, సామర్థ్యం, నైపుణ్యాలు, నియంత్రణ ఫ్రేమ్‌వర్క్ పరంగా ఆర్థిక రంగాన్ని సిద్ధం చేస్తోంది.

**ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం:**

ఆకాంక్షిత జిల్లాలు, బ్లాకుల వేగవంతమైన అభివృద్ధికి రాష్ట్రాలకు పుష్కలమైన ఆర్థిక అవకాశాల కల్పనతో సహా సహాయపడేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

**తూర్పు అభివృద్ధి:**

తూర్పు ప్రాంతాన్ని, దాని ప్రజలను భారతదేశ వృద్ధికి శక్తివంతమైన చోదక శక్తిగా మార్చడానికి ప్రభుత్వం చాలా శ్రద్ధ చూపుతోంది.




**ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్):**

కోవిడ్ కారణంగా సవాళ్లు ఎదురైనప్పటికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) అమలు కొనసాగింది. మూడు కోట్ల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకునేందుకు దగ్గరగా ఉన్నాం. కుటుంబాల సంఖ్య పెరగడం వల్ల ఉత్పన్నమయ్యే అవసరాలను తీర్చడానికి వచ్చే ఐదేళ్లలో మరో రెండు కోట్ల ఇళ్లు చేపట్టనున్నాం.

**రూఫ్‌టాప్ సౌర శక్తి:**

కోటి గృహాలు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందేందుకు రూఫ్‌టాప్ సౌర శక్తీకరణ వీలుకల్పిస్తుంది. ఈ పథకం అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన జరిగిన చారిత్రాత్మకమైన రోజున గౌరవ ప్రధానమంత్రి చేసిన సంకల్పాన్ని అనుసరిస్తుంది. ఉచిత సౌర విద్యుత్ నుంచి గృహాలకు సంవత్సరానికి రూ. 15 వేలు నుంచి రూ. 18 వేల వరకు ఆదా జరగడంతో పాటు మిగులు విద్యుత్తును విద్యుత్ పంపిణీ సంస్థలకు విక్రయించేందుకు వీలుకల్పిస్తుంది. విద్యుత్ వాహనాల ఛార్జింగ్ అవసరాలను తీరుస్తుంది. పరికరాల సరఫరా, ఏర్పాటు చేసే విషయంలో పెద్ద సంఖ్యలో వ్యవస్థాపక అవకాశాలు లభిస్తాయి. తయారీ, ఏర్పాటు, నిర్వహణలో సాంకేతిక నైపుణ్యాలు కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి.

**మధ్యతరగతి వారికి గృహాలు:**

అద్దె ఇళ్లు, మురికివాడలు, అనధికార కాలనీల్లో నివసిస్తున్న మధ్యతరగతిలోని అర్హులైన వర్గాలకు సొంత ఇళ్లు కొనడానికి లేదా నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించనుంది.

**వైద్య కళాశాలలు:**

చాలామంది యువత వైద్యులుగా అర్హత సాధించాలని ఆశపడుతున్నారు. మెరుగైన ఆరోగ్య సేవల ద్వారా మన ప్రజలకు సేవ

చేయడమే వారి లక్ష్యం. వివిధ విభాగాల కింద ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి మౌలిక వసతులను ఉపయోగించుకుని మరిన్ని వైద్య కళాశాలలు ఏర్పాటుచేయాలనే యోచనలో మా ప్రభుత్వం ఉంది. దీనికోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి సమస్యలను పరిశీలించి అవసరమైన సిఫార్సులు చేస్తారు.

**గర్భాశయ క్యాన్సర్ టీకా:**

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు మా ప్రభుత్వం 9 నుండి 14 సంవత్సరాల వయసు గల బాలికలకు టీకాలు వేయడాన్ని ప్రోత్సహిస్తుంది. మాతా శిశు సంరక్షణకు సంబంధించిన వివిధ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు వాటన్నింటినీ ఓ సమగ్ర కార్యక్రమం కిందకు తీసుకురావడం జరుగుతుంది. మెరుగైన పోషకాహార పంపిణీ, బాల్య సంరక్షణ, అభివృద్ధి కోసం సాక్షం అంగన్వాడీ మరియు పోషణ్ 2.0 కింద అంగన్వాడీ కేంద్రాల ఆధునీకీకరణ వేగవంతం చయబడుతుంది.

మిషన్ ఇంద్రధనుష్ పరిధిలోని రోగనిరోధకత కార్యక్రమాల నిర్వహణకు కొత్తగా రూపొందించిన U-WIN ప్లాట్‌ఫామ్ దేశవ్యాప్తంగా వేగంగా విస్తరించబడుతుంది. ఆయుష్మాన్ భారత్ పథకం.. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు , హెల్పర్లందరికీ విస్తరించబడుతుంది.

**వ్యవసాయం, ఆహార శుద్ధి:**

వ్యవసాయ రంగంలో విలువ జోడింపు, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన మరిన్ని చర్యలు తీసుకోనున్నాం. ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన ద్వారా 38 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలిగింది. మరో 10 లక్షల మందికి ఉపాధిని కల్పించింది. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ యోజన ద్వారా 2.4 లక్షల స్వయం సహాయక సంఘాలకు, 60 వేల మంది వ్యక్తులకు రుణ లింకేజీ ద్వారా మద్దతు లభించింది.

పంట కోత అనంతర నష్టాలు తగ్గించేందుకు, ఉత్పాదకతను, ఆదాయాలను పెంచేందుకు వివిధ పథకాల ద్వారా కృషి జరుగుతోంది. వ్యవసాయం, ఆహార శుద్ధి రంగంలో వృద్ధిని వేగవంతం చేసేందుకు ఆధునిక నిల్వ వసతులు, సమర్థవంతమైన సరఫరా గొలుసులు, ప్రాథమిక, మాధ్యమిక శుద్ధి ఏర్పాట్లు, మార్కెటింగ్, బ్రాండింగ్ తదితరాలతో సహా పంటకోత అనంతరం కార్యకలాపాల్లో ప్రభుత్వం ప్రైవేటు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది.

**నానో డీఏపీ:**

నానో యూరియా, నానో డీఏపీలను విజయవంతంగా స్వీకరించడం జరిగింది. వీటిని అన్ని వాతావరణ మండలాల్లో వివిధ పంటలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటాం.

ఆత్మనిర్భర్ నూనె గింజల అభియాన్: 2022లో ప్రకటించిన చొరవ ఆధారంగా ఆవాలు, వేరుశెనగ, నువ్వులు, సోయాబీన్ మరియు పొద్దుతిరుగుడు వంటి నూనె గింజల కోసం 'ఆత్మనిర్భరత' సాధించడానికి ఒక వ్యూహం రూపొందించబడుతుంది. ఇది అధిక దిగుబడినిచ్చే రకాలపై పరిశోధనలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా స్వీకరించడం, మార్కెట్ అనుసంధానం, సేకరణ, విలువ జోడింపు మరియు పంట బీమాను కవర్ చేస్తుంది.

**పాడి అభివృద్ధి:**

పాడి రైతులను ఆదుకునేందుకు సమగ్ర కార్యక్రమాన్ని రూపొందిస్తాం. గాలి కుంటు వ్యాధి నియంత్రణకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా ఉంది. కానీ, పాడి పశువుల ఉత్పాదకత తక్కువగా ఉంది. ఇప్పటికే ఉన్న పథకాలైన రాష్ట్రీయ గోకుల్ మిషన్, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, డెయిరీ ప్రాసెసింగ్, పశుపోషణ కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులు విజయవంతం కావడంతో ఈ కార్యక్రమం అమలవుతుంది.

**మత్స్య సంపద:**

మత్స్యకారులకు సహాయం చేయడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి మన ప్రభుత్వం మత్స్యశాఖ కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసింది. దీని ఫలితంగాఆక్వాకల్చర్ ఉత్పత్తి రెండింతలు పెరిగింది. 2013–14 నుంచి మత్స్య ఎగుమతులు కూడా రెట్టింపు అయ్యాయి. ప్రస్తుతమున్న ఆక్వాకల్చర్ ఉత్పాదకత హెక్టారుకు 3 టన్నులను 5 టన్నులకు పెంచడం, ఎగుమతులను రెట్టింపు చేసి లక్ష కోట్లకు చేర్చడం, సమీప భవిష్యత్తులో 55 లక్షల ఉపాధి అవకాశాలను సృష్టించడం, ఐదు ఇంటిగ్రేటెడ్ ఆక్వాపార్క్‌లు ఏర్పాటు లక్ష్యాలతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది.

**లఖ్‌పతి దీదీ:**

తొమ్మిది కోట్ల మంది మహిళలతో ఉన్న 83 లక్షల స్వయం సహాయక సంఘాలు సాధికారత, స్వావలంబనతో గ్రామీణ సామాజిక–ఆర్థిక



Scanned with OKEN Scanner

RNI No. 70529/99 VIVEK March 2024, Regd. No. HQ/SD-298/2024-26,
Date of Posting : 27/28 February, Date of Publication : 25-2-2024

దృశ్యాన్ని మారుస్తున్నాయి. వారి విజయం దాదాపు కోటి మంది మహిళలు ఇప్పటికే లఖ్‌పతి దీదీగా మారడానికి సహాయపడింది. వారు ఇతరులకు స్ఫూర్తి. వారిని సత్కరించడం ద్వారా వారి విజయాలు గుర్తించబడతాయి. విజయంతో ఉత్సాహంగా, లఖ్‌పతి దీదీ లక్ష్యాన్ని పెంచాలని నిర్ణయించాం. లఖ్‌పతి దీదీల సంఖ్యను రెండు కోట్ల నుంచి మూడు కోట్లకు చేర్చాలనేది ప్రభుత్వ లక్ష్యం.

**సాంకేతిక మార్పులు:**

కొత్తతరం సాంకేతికతలు, డేటాలతో ప్రజా జీవితాలు, వ్యాపారాల్లో మార్పులు వచ్చాయి. కొత్త ఆర్థిక అవకాశాలను సృష్టిస్తూ పిరమిడ్ దిగువన ఉన్న వారితో సహా అందరికీ సరసమైన ధరలతో అధిక నాణ్యత కలిగిన సేవలను అందించేందుకు వీలుకల్పిస్తున్నారు. ప్రపంచస్థాయిలో భారత్‌కు అవకాశాలు విస్తృతమవుతున్నాయి. భారతదేశం తన ప్రజల ఆవిష్కరణ, వ్యవస్థాపకత ద్వారా వివిధ సమస్యలకు పరిష్కారాలు చూపుతోంది.

**వృద్ధి, ఉపాధి, అభివృద్ధిని ఉత్ప్రేరకపరచడానికి పరిశోధన, ఆవిష్కరణ:**

మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్-జై కిసాన్ నినాదమిచ్చారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి జై జవాన్- జై కిసాన్- జై విజ్ఞాన్ అని అన్నారు. ఆవిష్కరణలే అభివృద్ధికి పునాది అని భావించిన ప్రధాని మోదీ జై జవాన్- జై కిసాన్ - జై విజ్ఞాన్ - అనుసంధాన్ అని ఉద్బోధించారు.

**సాంకేతిక తర యువతకు ఇది స్వర్ణయుగం:**

రూ. లక్ష కోట్లతో కార్పస్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్పస్ ద్వారా దీర్ఘ కాల వ్యవధితో తక్కువ లేదా సున్నా వడ్డీ రేట్లతో రుణాలను అందిస్తుంది. సన్‌రైజ్ డొమైన్‌లో పరిశోధన, ఆవిష్కరణలను గణనీయంగా పెంచడానికి ప్రైవేటు రంగానికి దీనిద్వారా ప్రోత్సాహం లభిస్తుంది. మన యువత, సాంకేతికత శక్తులను మిళితం చేసే కార్యక్రమాల అవసరం ఉంది.

రక్షణ ప్రయోజనాల కోసం, ఆత్మనిర్భర భారత్‌ను వేగవంతం చేయడం కోసం డీప్ టెక్నాలజీలను బలోపేతం చేసేందుకు కొత్త పథకం ఆవిష్కృతం కానుంది.

**మౌలిక వసతుల అభివృద్ధి:**

గడచిన నాలుగేళ్లలో మూలధన వ్యయాన్ని భారీగా మూడింతలు చేయడంతో ఆర్థిక వృద్ధి, ఉపాధి సృష్టిలో గణనీయ ప్రగతి కనిపించింది. వచ్చే ఏడాదికి ఈ ఖర్చును 11.1 శాతం మేర పెంచి రూ.11,11,111 కోట్లకు పెంచడం జరుగుతోంది. ఇది జీడీపీలో 3.4 శాతంగా ఉంటుంది.

**రైల్వేలు:**

మూడు ప్రధాన ఆర్థిక రైల్వే కారిడార్ కార్యక్రమాలు అమలు కానున్నాయి. అవి: ఇంధన, ఖనిజ, సిమెంట్ కారిడార్లు; పోర్టు అనుసంధాన కారిడార్లు, అధిక ట్రాఫిక్ సాంద్రత గల కారిడార్లు. మల్టీ మోడల్ కనెక్టివిటీకోసం ఈ ప్రాజెక్టులను పీఎం గతిశక్తి కింద గుర్తించడం జరిగింది. ఇవి సరకు రవాణా సామర్థ్యాన్ని పెంచనున్నాయి. అదే విధంగా వ్యయాన్ని తగ్గించనున్నాయి.

అధిక-ట్రాఫిక్ కారిడార్ల ఫలితంగా రద్దీ తగ్గడం వల్ల ప్యాసింజర్ రైళ్ల కార్యకలాపాలను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. దీని ఫలితంగా ప్రయాణీకుల భద్రత, ప్రయాణ వేగం పెరుగుతుంది. ఈ కారిడార్లు మన జీడీపీ వృద్ధిని వేగవంతం చేయనున్నాయి.

ప్రయాణికులకు భద్రత, సౌకర్యాన్ని పెంపొందించేందుకు 40 వేల సాధారణ రైలు బోగీలను వందే భారత్ ప్రమాణాలకు మార్చనున్నారు.

**విమానయాన రంగం:**

గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య రెండింతలు పెరిగి 149కి చేరుకుంది. ఉడాన్ పథకం కింద టైర్-2, టైర్-3 నగరాలకు విమానాలతో అనుసంధానం విస్తృతంగా వ్యాపించింది. 517 కొత్త మార్గాల్లో 1.3 కోట్ల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. భారతీయ క్యారియర్లు వెయ్యి కొత్త విమానాల కోసం ప్రో-యాక్టివ్‌గా ఆర్డర్లు ఇచ్చాయి. ప్రస్తుతం ఉన్న విమానాశ్రయాల విస్తరణ మరియు కొత్త విమానాశ్రయాల అభివృద్ధి వేగవంతంగా కొనసాగుతుంది.

**మెట్రో, నమో భారత్:**

మన దగ్గర మధ్యతరగతి, పట్టణీకరణ వేగంగా విస్తరిస్తోంది. అవసరమైన పట్టణ పరివర్తనకు మెట్రో రైలు, నమో భారత్ ఉత్ప్రేరకం కాగలదు. రవాణా ఆధారిత అభివృద్ధిపై దృష్టిసారించే పెద్దనగరాల్లో ఈ వ్యవస్థల విస్తరణకు మద్దతు ఇవ్వబడుతుంది.

**పర్యావరణ హితమైన శక్తి:**

2070 నాటికి 'నెట్-జీరో' కోసం దేశ నిబద్ధతను నెరవేర్చేందుకు ఈ కింది చర్యలు తీసుకోబడతాయి..

ఒక గిగా వాట్ ప్రారంభ సామర్థ్యం కోసం ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందించబడుతుంది.

2030 నాటికి 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న బొగ్గు గ్యాసిఫికేషన్, లిక్విఫికేషన్ చేయబడుతుంది. ఇది సహజ వాయువు, మిథనాల్, అమ్మోనియా దిగుమతులను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

రవాణా కోసం కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)లో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), గృహ అవసరాల కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ)ని దశలవారీగా కలపడం తప్పనిసరి.

**ఎలక్ట్రిక్ వాహనాల పర్యావరణ వ్యవస్థ:**

ప్రభుత్వం తయారీ, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వడం ద్వారా ఇ-వాహన పర్యావరణ వ్యవస్థను విస్తరింపజేస్తోంది. అదేవిధంగా బలోపేతం చేస్తోంది. పేమెంట్ సెక్యూరిటీ మెకానిజం ద్వారా ప్రజా రవాణా నెట్‌వర్క్‌కు పెద్ద ఎత్తున ఈ-బస్సులను ప్రోత్సహించడం జరుగుతుంది.

హరిత వృద్ధిని ప్రోత్సహించేందుకు బయో మ్యానుఫ్యాక్చరింగ్, బయో ఫౌండ్రీ కొత్త పథకం ప్రారంభం కానుంది. ఇది బయోడీగ్రేడబుల్ పాలిమర్స్, బయో ప్లాస్టిక్స్, బయో ఫార్మాస్యూటికల్స్, బయో అగ్రీ ఇన్‌పుట్స్ వంటి పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహిస్తుంది.

**పర్యాటక కేంద్రాల సమగ్ర అభివృద్ధి:**

60 ప్రాంతాల్లో జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించి భారతదేశ వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. మన ఆర్థిక బలం దేశాన్ని వ్యాపార, సమావేశ పర్యాటకానికి ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చింది. మన మధ్యతరగతి కూడా ఇప్పుడు ప్రయాణం చేయాలని, అన్వేషించాలని కోరుకుంటోంది. ఆధ్యాత్మిక పర్యాటకంతో సహా పర్యాటకం, స్థానిక వ్యవస్థాపకతకు అద్భుతమైన అవకాశాలను మన దేశం కలిగి ఉంది.

దిగ్గజ పర్యాటక కేంద్రాల సమగ్ర అభివృద్ధి, బ్రాండింగ్, ప్రపంచ స్థాయి మార్కెటింగ్ చేయడానికి రాష్ట్రాలకు ప్రోత్సాహం ఉంటుంది. సౌకర్యాలు, సేవల నాణ్యత ఆధారంగా పర్యటాక కేంద్రాలకు రేటింగ్ కోసం ఒక ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు చేయబడుతుంది. మ్యాచింగ్ ప్రాతిపదికన అభివృద్ధికి ఆర్థిక సహాయం చేయడానికి రాష్ట్రాలకు దీర్ఘకాలిక వడ్డీ రహిత రుణాలు అందించబడతాయి. దేశీయ పర్యాటకం కోసం ఉద్భవిస్తున్న ఉత్సాహాన్ని పరిష్కరించడానికి, లక్షద్వీప్‌తో సహా మన దీవులలో పోర్ట్ కనెక్టివిటీ, టూరిజం మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాల కోసం ప్రాజెక్టులు చేపట్టబడతాయి. ఇది ఉపాధి కల్పనలో కూడా దోహదపడుతుంది.

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు:**

2014-23 మధ్యకాలంలో 596 బిలియన్ అమెరికన్ డాలర్ల మేర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) వచ్చాయి. ఈ కాలం ఎఫ్‌డీఐలకు స్వర్ణయుగమని చెప్పొచ్చు. 2005-14తో పోల్చితే ఈ ప్రవాహాల విలువ రెట్టింపుగా నమోదైంది. ఫస్ట్ డెవలప్ ఇండియా స్ఫూర్తితో మన విదేశీ భాగస్వాములతో ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందాలను కుదుర్చుకోవడం ద్వారా సుస్థిర విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

**వికసిత్ భారత్ కోసం రాష్ట్రాల్లో సంస్కరణలు:**

వికసిత్ భారత్ దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్రాల్లో అనేక అభివృద్ధి, అభివృద్ధికి వీలు కల్పించే సంస్కరణలు అవసరం. మైలురాళ్లుగా నిలిచే సంస్కరణలకు మద్దతు ఇచ్చేందుకు 75 వేల కోట్ల రూపాయలను 50 సంవత్సరాల వడ్డీ లేని రుణంగా ఈ సంవత్సరం ప్రతిపాదించబడింది.

**సామాజిక మార్పులు:**

వేగవంతమైన జనాభా పెరుగుదల, జనాభా మార్పులతో ఉత్పన్నమయ్యే సవాళ్లను విస్తృతంగా పరిశీలించడానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తుంది. వికసిత్ భారత్ లక్ష్యానికి సంబంధించి ఈ సవాళ్లను సమగ్రంగా పరిష్కరించడానికి కమిటీ సిఫార్సులు చేయాల్సి ఉంటుంది.

**కర్తవ్య కాల్‌గా అమృత్ కాల్:**

అధిక వృద్ధితో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, విస్తరించేందుకు, ప్రజలు తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేలా అనువైన పరిస్థితులు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. గౌరవ ప్రధానమంత్రి దేశాన్ని ఉద్దేశించి తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఇలా అన్నారు.. దేశం అపారమైన అవకాశాలను అందుబాటులో ఉన్నందున మనం కొత్త ప్రేరణలు, కొత్త స్పృహ, కొత్త తీర్మానాలతో దేశాభివృద్ధికి మనం కట్టుబడి ఉందాం. ఇది మన కర్తవ్య కాలం.

2014కు ముందు కాలం నాటి ప్రతి సవాలును మన ఆర్థిక నిర్వహణ, పాలన ద్వారా అధిగమించాం. ఇవి దేశాన్ని సుస్థిరమైన అధిక వృద్ధిపథంలో నిలబెట్టాయి. మన సరైన విధానాలు, నిజమైన ఉద్దేశాలు, తగిన నిర్ణయాల ద్వారా ఇది సాధ్యమైంది. జూలైలో ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్లో ప్రభుత్వం వికసిత్ భారత్ సాధనకు అవసరమైన వివరణాత్మక రోడ్‌మ్యాప్‌ను అందజేస్తుంది.



Scanned with OKEN Scanner

RNI No. 70529/99 VIVEK March 2024, Regd. No. HQ/SD-298/2024-26,
Date of Posting : 27/28 February, Date of Publication : 25-2-2024

**సవరించిన అంచనాలు (2023-24):**

సవరించిన అంచనాల ప్రకారం రుణాలు మినహా మొత్తం వసూళ్లు రూ. 27.56 లక్షల కోట్లు. ఇందులో పన్ను వసూళ్లు రూ. 23.24 లక్షల కోట్లు. సవరించిన అంచనాల ప్రకారం మొత్తం వ్యయం రూ. 44.90 లక్షల కోట్లు. రూ. 30.03 లక్షల కోట్ల రెవెన్యూ వసూళ్లు బడ్జెట్ అంచనా కంటే ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేయబడింది. ఇది ఆర్థిక వ్యవస్థలో బలవైన వృద్ధి ఊపందుకుంటున్న విషయాన్ని ప్రతిబింబిస్తోంది.

**2024-25 బడ్జెట్ అంచనాలు:**

- రుణాలు కాకుండా మొత్తం వసూళ్లు, మొత్తం వ్యయాలను (బడ్జెట్) వరుసగా రూ. 30.80 లక్షల కోట్లు, రూ. 47.66 లక్షల కోట్లుగా అంచనా వేయడమైంది. పన్ను వసూళ్లను రూ. 26.02 లక్షల కోట్లుగా అంచనా వేయడమైంది.
- రాష్ట్రాలకు మూలధన వ్యయం కోసం 50 ఏళ్ల కాలపరిమితితో వడ్డీ లేని రుణం పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించడం జరుగుతుంది. ఇందుకోసం రూ. 1.3 లక్షల కోట్లు కేటాయించడం జరిగింది.
- 2025-26 నాటికి ద్రవ్యలోటును 4.5 శాతానికి దిగువకు తగ్గించేందుకు 2021-22 బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన విధంగా ప్రభుత్వం ఆర్థిక ఏకీకరణ మార్గంలో పయనిస్తోంది. 2024-25లో ఆర్థిక లోటును జీడీపీలో 5.1 శాతంగా అంచనా వేయబడింది.
- 2024-25లో డేటెడ్ సెక్యూరిటీల ద్వారా స్థూల, నికర మార్కెట్ రుణాలను వరుసగా రూ. 14.13 లక్షల కోట్లు, రూ. 11.75 లక్షల కోట్లుగా అంచనా వేయడమైంది. ఈ రెండూ 2023-24 కంటే తక్కువ. ఇప్పుడు ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతున్నందున కేంద్ర ప్రభుత్వం తక్కువ రుణాలు తీసుకోవడం వల్ల ప్రైవేటు రంగానికి పెద్ద ఎత్తున క్రెడిట్ లభ్యత లభిస్తుంది.

**ప్రత్యక్ష పన్నులు:**

- గత పదేళ్లలో ప్రత్యక్ష పన్నుల వసూళ్లు మూడు రెట్లు పెరిగాయి. అదే విధంగా రిటర్నులు దాఖలు చేసేవారు 2.4 రెట్లు పెరిగారు.

పన్ను చెల్లింపుదారులు తాము చెల్లిస్తున్న పన్ను మొత్తాన్ని దేశాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తెలివిగా ఉపయోగించబడుతోంది. పన్ను చెల్లింపుదారులు అందిస్తున్న మద్దతును అభినందిస్తున్నాను.

**పరోక్ష పన్నులు:**

భారతదేశంలో అత్యంత విచ్ఛిన్నమైన పరోక్ష పన్ను విధానాన్ని జీఎస్టీ ద్వారా ఏకీకృతం చేయడం జరిగింది. జీఎస్టీ ప్రయోజనాలను పరిశ్రమ గుర్తించింది. ఓ ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం 94 శాతం మంది ఇండస్ట్రీ లీడర్స్ జీఎస్టీకి మారడాన్ని చాలా సానుకూలంగా భావిస్తున్నారు. జీఎస్టీ సరఫరా గొలుసు ఆప్టిమైజేషన్‌కు దారితీసిందని 80 శాతం మంది పేర్కొన్నారు.

ఈ ఏడాది సగటు నెలవారీ స్థూల జీఎస్టీ వసూళ్లు దాదాపు రెట్టింపుతో రూ. 1.66 లక్షల కోట్లకు చేరాయి. జీఎస్టీతో రాష్ట్రాలకు కూడా ప్రయోజనం కలుగుతోంది. సరకు రవాణా ఖర్చులు, పన్నుల తగ్గింపు వల్ల చాలా వస్తువులు, సేవల ధరలు తగ్గడం వల్ల అతిపెద్ద లబ్ధిదారులు వినియోగదారులే.

**లోటు గణాంకాలు (రూ. కోట్లలో..)**

| క్ర.సం. | అంశం | 2022-23 (వాస్తవ గణాంకాలు) | 2023-2024 (బడ్జెట్ అంచనాలు) | 2023-2024 (సవరించిన అంచనాలు) | 2024-2025 (బడ్జెట్ అంచనాలు) |
|---|---|---|---|---|---|
| 1 | ద్రవ్యలోటు | 1737755 (3.0) | 1786816 (5.9) | 1734773 (5.8) | 1685494 (5.1) |
| 2 | రెవెన్యూ లోటు | 1069926 (3.9) | 869855 (2.9) | 840527 (2.8) | 653383 (2.0) |
| 3 | ప్రభావిత (ఎఫెక్టివ్) రెవెన్యూ లోటు | 763662 (2.8) | 499867 (1.7) | 519337 (1.8) | 267801 (0.8) |
| 4 | ప్రాథమిక లోటు | 809228 (3.0) | 706845 (2.3) | 679346 (2.3) | 495054 (1.5) |



Scanned with OKEN Scanner

ద్రవ్యలోటు పూడ్చేందుకు వనరుల అంచనాలు (రూ. కోట్లలో..)

| క్ర.సం. | అంశం | 2022-23 (వాస్తవ గణాంకాలు) | 2023-24 (బడ్జెట్ అంచనాలు) | 2023-24 (సవరించిన అంచనాలు) | 2024-25 (బడ్జెట్ అంచనాలు) |
|---|---|---|---|---|---|
| 1 | నికర రుణాలు | 1739378 | 1798604 | 1761423 | 1681944 |
| 2 | మార్కెట్ రుణాలు | 1105836 | 1180911 | 1180456 | 1175182 |
| 3. | షార్ట్ టర్మ్ రుణాలు | 112009 | 5000 | 1323 | 50000 |
| 4. | చిన్న మొత్తాల పొదుపుపై సెక్యూరిటీలు | 395860 | 471317 | 471317 | 466201 |
| 5. | స్టేట్ ప్రావిడెంట్ ఫండ్స్ | 5089 | 20000 | 5200 | 5200 |
| 6. | ఇతర రాబడులు (అంతర్గత రుణాలు, ప్రభుత్వ ఖాతా) | 83460 | 54258 | 78296 | (-)30591 |
| 7. | బహిర్గత రుణాలు | 37124 | 22118 | 24832 | 15952 |
| 8. | డ్రా డౌన్ ఆఫ్ క్యాష్ బ్యాలెన్స్ | (-)1622 | (-)11787 | (-)26652 | 3549 |
| | మొత్తం | **1737755** | **1786816** | **1734773** | **1685494** |

కేంద్ర ప్రభుత్వ వ్యయం (రూ. కోట్లలో..)

| క్ర.సం. | అంశం | 2022-23 (వాస్తవ గణాంకాలు) | 2023-24 (బడ్జెట్ అంచనాలు) | 2023-24 (సవరించిన అంచనాలు) | 2024-25 (బడ్జెట్ అంచనాలు) |
|---|---|---|---|---|---|
| ఎ. | కేంద్ర వ్యయం | | | | |
| 1 | స్థాపన వ్యయం | 714650 | 744339 | 781774 | 768221 |
| 2 | కేంద్ర రంగ పథకాలు /ప్రాజెక్టులు | 1445958 | 1467880 | 1446152 | 1494296 |
| 3 | ఇతర కేంద్ర రంగ వ్యయంలో | 1104555 | 1301542 | 1329304 | 1518830 |
| | వడ్డీ చెల్లింపులు | 928517 | 1079971 | 1055427 | 1190440 |
| బి. | బదిలీలు | | | | |
| 4 | కేంద్ర ప్రాయోజిత పథకాలు | 437556 | 476105 | 460614 | 501788 |
| 5 | ఆర్థిక సంఘ నిధులు | 172760 | 165480 | 140429 | 132378 |
| 6 | ఇతర గ్రాంట్లు/రుణాలు /బదిలీలు | 317679 | 347752 | 332211 | 350255 |
| | మొత్తం | **4193157** | **4503097** | **4490486** | **4765768** |



Scanned with OKEN Scanner

RNI No. 70529/99 VIVEK March 2024, Regd. No. HO/SD-298/2024-26,
Date of Posting : 27/28 February, Date of Publication : 25-2-2024

# ప్రధాన పథకాలకు కేటాయింపులు

(రూ. కోట్లలో)

| | 2022-2023 వాస్తవ గణాంకాలు | 2023-2024 బడ్జెట్ అంచనాలు | 2023-2024 సవరించిన అంచనాలు | 2024-2025 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| ఎ) అతి ముఖ్యమైన పథకాలు | | | | |
| 1 మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం | 90806 | 60000 | 86000 | 86000 |
| 2 జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం | 9651 | 9636 | 9652 | 9652 |
| 3 మైనారిటీల అభివృద్ధికి పథకం | 223 | 610 | 555 | 913 |
| 4 ఇతర అణగారిన వర్గాల అభివృద్ధికి పథకం | 1572 | 2194 | 1918 | 2150 |
| 5 షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి పథకం | 3825 | 4295 | 3286 | 4241 |
| 6 షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి పథకం | 5158 | 9409 | 6780 | 9560 |
| బి) ముఖ్యమైన పథకాలు | | | | |
| 7 ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఏవై) | 73615 | 79590 | 54103 | 80671 |
| 8 జల్ జీవన్ మిషన్ (జేజేఎం)/జాతీయ గ్రామీణ తాగునీటి సరఫరా మిషన్ | 54700 | 70000 | 70000 | 70163 |
| 9. నేషనల్ హెల్త్ మిషన్ | 33803 | 36785 | 33886 | 38183 |
| 10. సమగ్ర శిక్ష | 32515 | 37453 | 33500 | 37500 |
| 11. సాక్షమ్ అంగన్‌వాడి, పోషన్ 2.0 (ఐసీడీఎస్ గొడుగుకింద- కౌమార బాలికలకోసం అంగన్‌వాడి సేవలు, పోషన్ అభియాన్ పథకం) | 19876 | 20554 | 21523 | 21200 |
| 12. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన | 18783 | 19000 | 17000 | 19000 |
| 13. జాతీయ జీవనోపాధి మిషన్ - అజీవిక | 12083 | 14129 | 14652 | 15047 |
| 14. ప్రధానమంత్రి పోషణ్ శక్తి నిర్మాణ్ (పిఎం పోషణ్) | 12681 | 11600 | 10000 | 12467 |
| 15. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన | 6380 | 10787 | 8781 | 11391 |
| 16. అర్బన్ రెజువేషన్ మిషన్ : అమృత్ మరియు స్మార్ట్ సిటీస్ | 15153 | 16000 | 13200 | 10400 |
| 17. రాష్ట్రీయ క్రిషి వికాస్ యోజన | 5247 | 7150 | 6150 | 7553 |
| 18. ఆయుష్మాన్ భారత్- ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పిఎంజెఏవై) | 6186 | 7200 | 6881 | 7500 |
| 19. క్రీడయోగ్యతి యోజన | 4716 | 7066 | 6378 | 7447 |
| 20. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) | 4925 | 7192 | 7000 | 7192 |
| 21. ఆహార ధాన్యాల అంతరాష్ట్ర రవాణా, చౌక ధరల దుకాణాల మార్జిన్ల చెల్లింపునకు రాష్ట్రాలకు సహాయం | 8572 | 7425 | 8532 | 7075 |




Scanned with OKEN Scanner

| | | | | |
|---|---|---|---|---|
| 22. పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) | ... | 4000 | 2800 | 6050 |
| 23 స్వచ్ఛ భారత్ మిషన్ | 1926 | 5000 | 2550 | 5000 |
| 24. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మౌలిక సదుపాయాల మిషన్ (పీఎంఎబిహెచ్ఐఎమ్) | 1228 | 4200 | 2100 | 4108 |
| 25. పోలీసు దళాల ఆధునీకరణ | 2896 | 3750 | 2837 | 3720 |
| 26. ఇంటర్‌లింకింగ్ ఆఫ్ రివర్స్ | 624 | 3500 | 1400 | 3500 |
| 27. మిషన్ శక్తి (మహిళాసాధికరాత, రక్షణ) | 2340 | 3144 | 2326 | 3146 |
| 28. నీలి విప్లవం | 1180 | 2025 | 1500 | 2352 |
| 29. ప్రధానమంత్రి ఉచ్చతార్ శిక్ష అభియాన్ (పిఎం-యుఎస్‌హెచ్ఎ) | ... | ... | ... | 1815 |
| 30. మిషన్ వాత్సల్య (చిన్నపిల్లల సంక్షేమం, రక్షణ) | 1043 | 1472 | 1272 | 1472 |
| 31. రాష్ట్రాలలో మెరుగైన ఫలితాలకోసం (స్టార్స్) టీచింగ్, లెర్నింగ్‌ను బలోపేతం చేయడం | 473 | 800 | 700 | 1250 |
| 32. రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ ( ఆర్‌జీఎస్ఏ) | 762 | 895 | 887 | 1064 |
| 33. వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రాం | ... | ... | 300 | 1050 |
| 34. న్యాయవ్యవస్థ మౌలిక సదుపాయాలు | 858 | 1061 | 1061 | 1000 |
| 35. మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్ | 275 | 639 | 800 | 880 |
| 36. పర్యావరణం అటవీ మరియు వన్యప్రాణులు | 485 | 759 | 535 | 714 |
| 37. నేషనల్ రివర్ కన్సర్వేషన్ ప్లాన్ – అదర్ బేసిన్స్ | 443 | 300 | 432 | 592 |
| **సి) కేంద్రప్రభుత్వ ముఖ్య పథకాలు** | | | | |
| 38. పంట బీమా పథకం | 10296 | 13625 | 15000 | 14600 |
| 39. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం – కిసాన్) | 58254 | 60000 | 60000 | 60000 |
| 40. ఫార్మేషన్ అండ్ ప్రమోషన్ ఆఫ్ 10,000 ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పిఒలు) | 124 | 955 | 450 | 582 |
| 41. సవరించిన వడ్డీ రాయితీ పథకం (ఎంఐఎస్ఎస్) | 17998 | 23000 | 18500 | 22600 |
| 42. ప్రధానమంత్రి అన్నదాత ఆయ్ సంరక్షణ్ యోజన (పిఎం-ఎఎస్‌హెచ్ఎ) | ... | 0 | 2200 | 1738 |
| 43. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎఐఎఫ్) | 147 | 500 | 600 | 600 |
| 44. క్రాప్ సైన్స్ ఫర్ ఫుడ్ అండ్ న్యూట్రీషనల్ సెక్యూరిటీ | ... | ... | ... | 930 |
| 45. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్లాన్స్ | 1836 | 840 | 1178 | 1200 |
| 46. న్యూక్లియర్ పవర్ ప్రాజెక్ట్స్ | 1430 | 442 | 1791 | 2228 |
| 47. ఫీడ్‌స్టాక్ | 1269 | 1599 | 1030 | 1253 |
| 48. ఆర్ అండ్ డి ప్రాజెక్టుల ఆఫ్ భారత్ ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ (బిఎఆర్‌సి) | 1132 | 1013 | 1007 | 1100 |



Scanned with OKEN Scanner


బడ్జెట్ రూపురేఖలు
(లక్షల కోట్లలో)
మొత్తం బడ్జెట్ 47.66